

టీబీ వ్యాధి చిన్నారికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలో నర్సింగపల్లి గ్రామానికి చెందిన తోట వెంకటరమణ కుమార్తె టీబి వ్యాధితో బాధపడుతున్న కారణంగా వారికి నర్సింగపల్లి గ్రామం తరుపున, నర్సింగపల్లి సేవ సంఘం తరుపున వైద్య ఖర్చులు నిమిత్తం 30, 300/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వ హకులు ఎన్ని షణ్ముఖరావు, దారపు పాపారావు, తోట ఆనంద్ రావు, పెదరట్టి మణి, రట్టి తిరుపతి రావు, పొట్నూరు సంతు, జైరాం, రవి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శతాబ్ధి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- ప్రజా పక్ష పోరాటాలకు మరింత సంసిద్ధం కావాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, పేదలకు కూడు, గూడు, గుడ్డ కల్పించడమే లక్ష్యంగా ఏర్పడ్డ సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వాడ వాడలా సీపీఐ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ లో బుధవారం సిపిఐ జిల్లా కార్యవర్గ, సమితి సమావేశాలను నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు పి. అరేలమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమితి సమావేశంలో వెంకటరమణ మాట్లాడుతూ సిపిఐ పార్టీ అంటే క్రమశిక్షణకు మారుపేరని, కమ్యూనిస్టుగా ప్రజల పక్షాన పోరాడడంలో ఎంతో గర్వకారణంగా ఉంటుందని అన్నారు. ఈ శతాబ్ది ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించేందుకు గ్రామ శాఖ కార్యదర్శి లు సంసిద్ధం కావాలి అన్నారు. ప్రస్తుతం నిత్యావసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, సామాన్యులు కొనలేని తినలేని పరిస్థితి దాపురించిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరల అదుపు చేసే బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందని ఆ దిశగా పాలకులు పనిచేయాలని లేనిపక్షంలో ఉద్యమాలు నిర్వహించాల్సి వస్తుందని ఈ ఉద్యమాలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. గ్రామీణ ప్రాంతా రైతాంగ సమస్యల పట్ల, వివిధ వర్గాల సమస్యల పట్ల నిర్వహించబోయే పోరాటాలకు ప్రజలను మమేకం చేసి పోరాటాల్లో సిపిఐ కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలి అన్నారు. మీ ప్రాంతాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న ఆ సమస్యలను అధికారులు, స్థానిక నాయకుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం మార్గం చూపాలని, అక్కడ సమస్యలు పరిష్కారం కాకపోతే పార్టీ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. ప్రతి బాధితునికి మేమున్నామనే భరోసా సిపిఐ కార్యకర్తలు కల్పించినాడే సిపిఐ మరింత బలోపేతం అవుతుందని, నేటి రోజుల్లో కమ్యూనిస్టులు అవసరం ఎంతో ఉందని ఆ దిశ గా ప్రతి ఒక్కరూ పనిచేసే పార్టీ బలోపేతం చెయ్యాలని కోరారు. అనంతరం రాష్ట్ర పార్టీ నిర్ణయాలను, జిల్లా కార్యవర్గ నిర్ణయాలను సమితి సమావేశం లో వివరించారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చాపర సుందర్ లాల్, కార్యవర్గ, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం మండలంలోగల సౌదాం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఐదు సంవత్సరాలలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 12 లక్షల కోట్లు అప్పులు చేశారని, మూడు లక్షల కోట్లు బటన్ నొక్కి డబ్బులు పంచానని చెప్పారని మిగిలిన 9 లక్షల కోట్లు ఎవరి జోబుల్లోకి వెళ్లాయో చెప్పాలని ప్రశ్నించారు. అన్ని శాఖలతో సమీక్షలు జరిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి శాఖలో 20వేల కోట్ల అప్పులు ఉన్నాయని ఇది గత పాలకులు చేసిన పాపమని అన్నారు. ఒక లక్ష 40,000 కోట్ల రూపాయలు విద్యుత్ పై అప్పులు తెచ్చారని వారి పాపమే ఇప్పుడు విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడిరదన్నారు. పంచాయతీ వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. గత పాలకులు వెంటిలేటర్ మీద ఉన్న ప్రభుత్వాన్ని మాకు అప్పజెప్పితే మేము ఆక్సిజన్ అందిస్తున్నామని అన్నారు. గ్రామాల్లో టిడిపి హయాంలో వేసిన రోడ్లు, డ్రైనేజీలు తప్ప వైసిపి ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి పనులు గ్రామాల్లో చేపట్టలేదని అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పట్ట సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి : రేడియాలజిస్ట్ డా.అనిల్ కుమార్

విశాలాంధ్ర - నరసన్నపేట : విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రముఖ రేడియాలజిస్ట్, డా. సిహెచ్ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.అనిల్ కుమార్ మాట్లాడుతూ మానవజాతి ప్రగతికి సైన్స్ మూలాధారమని, సైన్స్‌ను అధ్యయనం చేస్తూ, పెద్దల అనుభవాలను తెలుసుకుంటూ, మూడ విశ్వాసాలను వ్యతిరేకించాలని తెలిపారు. మండల స్థాయిలో జరిగే చెకుముకి పోటీలకు మండలం నుండి 19 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో 34 టీముల నుండి 102 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారు. ఈ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో కంబకాయ గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. అలాగే నరసన్నపేట లోనే మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూలుకు చెందిన విద్యార్థులు ద్వితీయ స్థానం చేజెక్కించుకున్నారు. అలాగే మండలంలోని ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు తృతీయ స్థానం గెలుచుకున్నారు. ఇక ప్రైవేట్ పాఠశాలల్లో విజ్ఞాన విద్యానికేతన్ స్కూలుకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానం పొందగా, సెయింట్ క్లారెట్ కి చెందిన విద్యార్థులు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. అలాగే శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ కు చెందిన విద్యార్థులు తృతీయ స్థానం పొందారు. విజేతలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇంచార్జ్ హెచ్ఎం, టి. రూపవతి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెకుముకి జిల్లా కార్యదర్శి, ఆర్. సురేష్ బాబు, కో-కన్వీనర్, ఎస్.సాయి శ్రీనివాస్ శర్మ, జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు, డి. లక్ష్మణరావు, రాజేంద్ర నాయుడు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంద్ర వీధి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి : కాంగ్రెస్ డిమాండ్

విశాలాంధ - టెక్కలి : మేజర్ పంచాయతీలో స్థానిక కంద్ర వీధిలో డ్రైనేజీ సమస్యతో ప్రజలు గత కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పాలకులకు పట్టడం లేదని, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ పేడాడ పరమేశ్వర రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదన్ రావు బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. గాంధీ జయంతి సందర్భంగా స్థానిక కంద్ర వీధిలో పర్యటించిన వారికి డ్రైనేజీ పేరుకుపోయిన మురుగునీరు వీధి మొత్తం కనిపించడంతో ఆశ్చర్యానికి లోనయ్యారు. సంవత్సర కాలంగా తాము విన్నవిస్తున్నా ఎవరూ పట్టించుకోవటం లేదని, ఎన్నికలు పూర్తయిన వెంటనే తమ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నేతలు ప్రస్తుతం కనబడటం లేదని స్థానికులు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. తమ వీధి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని వారు కాంగ్రెస్ నేతలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటన చేస్తూ కంద్ర వీధి డ్రైనేజీలో చెత్త పేరుకు పోవడానికి స్థానికంగా ఉన్న ఒక కుటీరపరిశ్రమ కారణమని, ఆ పరిశ్రమ నుండి వచ్చే వ్యర్థాల్ని దూరంగా తరలించమని పరిశ్రమ యజమానులకు పంచాయతీ అధికారులు చెప్పాలని, కంద్ర వీధి డ్రైనేజీని తక్షణం శుభ్రం చేయాలని పంచాయతీ అధికారులను కోరారు. కాంగ్రెస్ నాయకులు పొట్నూరు ఆనందరావు,డి.ఉమామహేశ్వరరావు, బి.ప్రభుదేవా, బి.జోగారావు, డి.వెంకట్రావు, భరత్ కుమార్, కే.శంకర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు పునఃపరిశీలించాలి

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : ఎస్సీ వర్గీకరణ పట్ల దళితుల్లో ఐక్యత దెబ్బతింటుందని తారతమ్యాలు ఏర్పడతాయని దీని పట్ల సుప్రీంకోర్టు తీర్పును పునః పరిశీలించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎస్సీ వర్గీకరణ పోరాట కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కంచిలిలో బుధవారం కంచిలి, సోంపేట, ఇచ్ఛాపురం, కవిటి మండలాల పోరాట కమిటీ నాయకులు సమావేశమై చర్చించారు. నియోజకవర్గ అధ్యక్షుడు చల్లా దేవరాజు మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఎస్సీలను ఐక్యంగా ఉంచాలన్నదే తమ విధానమని పేర్కొన్నారు. దీని కోసం కడదాక పోరాడుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నగిరి మోహనరావు, డొప్ప వెంకటరావు, నూతలపాటి బాబూరావు, గిరిధరరావు, పందిరి లోకేష్ పాల్గొన్నారు.

వంశధార రెండవ దశ పూర్తి చేస్తాం : కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా జీవనాడి వంశధార ప్రాజెక్టు రెండవ దశను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పూర్తి చేస్తామని, అలాగే ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువను ఆధునికరిస్తామని కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. వంశధార ప్రాజెక్టు రూపశిల్పి స్వర్గీయ సిఆర్ఎం పట్నాయక్, అలాగే మోక్షగుండం విశ్వేశ్వరయ్యల విగ్రహావిష్కరణ సందర్భంగా జిల్లా కేంద్రంలోని వంశధార కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడారు. త్వరలోనే నాగావళి వంశధార నదుల అనుసంధానాన్ని కూడా పూర్తి చేస్తామని, తాను పార్లమెంటుగా సభ్యుడుగా పార్లమెంట్లో ఈ అంశాన్ని ప్రస్తావించానని, వీటిని పూర్తిచేసే బాధ్యత తనపై ఉందని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రపంచ బ్యాంక్ నిధులైనా, కేంద్రం నిధులైనా తీసుకొని వస్తామని పేర్కొన్నారు. నేరడి బ్యారేజ్‌కి సంబంధించి ఒడిస్సాతో ఉన్న అడ్డంకులను తొలగించేందుకు అవసరమైతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఒడిశా ముఖ్యమంత్రిని కలిసేలా ఏర్పాటు చేసి రెండు రాష్ట్రాల మధ్య ఇబ్బందులు లేకుండా నేరడి బ్యారేజ్ ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సిఆర్ఎం పట్నాయక్ లాంటి మహోన్నత వ్యక్తులను భగవంతుడు ఈ సమయంలో పుట్టించకపోతే శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు అనేది మనం ఎప్పుడు చూసిండే వాళ్ళం కాదేమోనని, మన జిల్లాలో బ్రహ్మాండమైన నాగావళి, వంశధార లాంటి జీవ నదులు ఉన్నాయని అయినప్పటికీ మనం ఇంకా వెనుకబాటుతనం గురించి మాట్లాడుతూనే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమర్థవంతమైన నీటిపారుదల వల్లనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. మనసు నుంచి ఎప్పుడూ పదవి విరమణ ఉండదని అన్నారు. సిఆర్ఎం పట్నాయక్ లాంటి ఆణిముత్యాలు ముత్యాలు అడుగడుగునా మన జిల్లాలో చాలామంది ఉన్నారని, అది మన అందరం కూడా శ్రీకాకుళంలో పుట్టినటువంటి అందరూ అదృష్టమని గర్వకారణం అని అలాంటి మహనీయులు అందించిన మార్గదర్శకత్వంలో అంతా ముందుకు నడవాలని, నేటి తరానికి కూడా ఆ విలువలు ఎంతో స్ఫూర్తినిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే వ్యక్తులు చరిత్రలో చిర స్థాయిగా మిగిలిపోతారు. ఆయన లేకపోతే వంశధార ప్రాజెక్టు లేదన్నారు. మహాత్మా గాంధీ పుట్టిన రోజు నాడే ఇద్దరు గొప్ప వ్యక్తులు విగ్రహాలను ఆవిష్కరించుకోవడం మర్చిపోలేని విషయం అన్నారు. ఒడిస్సా తో ఉన్న అభ్యంతరాలను తొలగించి త్వరలోనే నేరడి బ్యారేజీ నిర్మాణాన్ని మొదలు పెడతామని, జిల్లాను అపర అన్నపూర్ణగా తీర్చిదిద్దుతామని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్, నార్త్ కోస్ట్ సీఈ సుగుణాకర రావు, వంశధార ఎస్ఈ రాంబాబు, ఏపీటీపిసి చైర్మన్ వజ్జ బాబురావు, డిసిసిబి మాజీ చైర్మన్ డోల జగన్, ఒడిస్సా విశ్రాంత చీఫ్ ఇంజనీర్ సి వి ప్రసాద్, సిఆర్ఎం పట్నాయక్ కుమారుడు సి.ఈశ్వర్ మోహన్, అల్లుడు కల్నల్ పివి. రమణారావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దేవినవరత్నాల పూజలు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలంలో అక్కుపల్లి, డోకులపాడు గ్రామాల్లో గురువారం నుంచి శ్రీ దుర్గాదేవి నవరాత్రుల పూజలు నిర్వహిస్తున్నట్లు డోకుల పాడు, అక్కుపల్లి శ్రీదుర్గాదేవి పూజా కమిటీలు తెలిపాయి. అమ్మవారిని అందరు దర్శించుకోవాలని కోరారు.

వంశధార నిర్వాసితులకి న్యాయం చేయండి

వైసీపీ జిల్లా కార్యదర్శి భూర్లె

విశాలాంధ్ర - కొత్తూరు : వైసిపి ప్రభుత్వం ఇచ్చినఅదనపు పరిహారం లో కొంతమంది నిర్వాసితులకు అందలేదు అని వైసిపి జిల్లా కార్యదర్శి భూర్లె శ్రీనివాసరావు అన్నారు. అధికారులు సకాలంలో వారి తాలూకా ఎకౌంట్లో ఆధార్ కార్డులు అప్లోడ్ చేయకపోవడం వల్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి వాటిని తక్షణమే విడుదల చేయవలసిందిగా ఆయన కోరారు. నేటి ముఖ్యమంత్రి టీడీపీ ఎన్నికల. ప్రచారంలో భాగంలో కొత్తూరు సభలో నిర్వా సితులకి మరియు నిర్వాసిత రైతన్నకుప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని చెప్పారు అని. గుర్తు చేశారు. అన్ని విధాలుగా నష్టపోయిన నిర్వాసిత కుటుంబాలకి ప్రత్యేక ప్యాకేజీ సీఎం ఇచ్చిన మాటను కేంద్ర మంత్రి జిల్లా మంత్రి ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు సీఎం దృష్టి తీసుకెళ్లి తక్షణమేన్యాయం చేయాలి 2017-18లో అప్పటి టీడీపీ ప్రభుత్వం సమయం ఇవ్వకుండా మానవతా దృష్టి ఆలోచించకుండా నిర్వాసత గ్రామాలు ఖాళీ చేయించడం వల్ల మరియు తిత్లీ తుఫాను వల్లని ర్వాసిత కుటుంబాలు చాలా ఇబ్బందులు పడ్డరు అందువలన సీఎం గారు మరియు జిల్లా మంత్రులువెంటనే స్పందించి నిర్వాసితులకు న్యాయం చేయాలని వైసిపి జిల్లా కార్యదర్శి భూర్లె అన్నారు. వెంటనే స్పందించకపోతే నిర్వాసితులు తరఫున అందరితో కలిసి మీరు ఇచ్చే హామీలపై ఆందోన చేస్తాం అని అన్నారు.

చెకుముకి పోటీలో హరిపురం ప్రథమ స్థానం

విశాలాంధ్ర - మందస : అంబుగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి ప్రతిభా పరీక్షల్లో హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం సాధించింది. ఈ పోటీల్లో కంచరాన జ్యోషిత, అందాల రస్మిత, గున్న ప్రణీతలు ప్రథమ స్థానం కైవసం చేసుకోగా మందస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సిద్దార్థ కుమార్ గౌడో, పి.షణ్ముక, పి.ధనుష్‌లు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రైవేటు విభాగంలో హరిపురం గీతం హైస్కూలు విద్యార్థులు టి.వివేక్, ఎ.తరుణ్, ఎం జాహ్నవి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.సీతమ్మ, చెకుముకి కోఆర్డినేటర్ ఎస్.సోమనాద్, ఉపాధ్యాయులు ఎస్.కోదండరాము, గుంట కోదండరావు, మజ్జి వైకుంఠరావు, ఎస్.ఆనందరావు, రవికుమార్ పాడి, నల్ల కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

నారాయణబట్టి వద్ద తాత్కాలిక రహదారి ఏర్పాటు

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : కంచిలి మండలం ఎంఎస్‌పల్లి పంచాయతీ నారాయణబట్టి గ్రామం వద్ద ఇటీవల భారీ వర్షాలకు కల్వర్టు కూలిపోయి రాకపోకలు నిలిచిపోయిన విషయం తెల్సిందే. కంచిలి మండలం టీడీపీ సీనియర్ నేత మాదిన రామారావు ఈ విషయమై చొరవ తీసుకుని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. రాకపోకల కోసం తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని కోరడంతో కూలిపోయిన ప్రదేశంలో ఇసుక బస్తాలు వేసి దానిపై మెటల్, కాంక్రీట్ వేసి రాకపోకలకు తాత్కాలికంగా ఏర్పాట్లు చేశారు. దీనిపట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

కుష్టు వ్యాధిగ్రస్తులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలోని లెప్పర్సీ కాలనీలో ఉంటున్న కుష్టు వ్యాధి గ్రస్తులకు బుధవారం గాంధీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి దుస్తులు, పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులకు సాయం చేసేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని కోరారు.

పారిశుద్ధ్య కార్మికులను సన్మానం చేసిన ఎమ్మెల్యే : స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీజీ విగ్రహానికి ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు సాలువాలు కప్పి, ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్, బురల్లి శంకర్రావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణ బాబు, తహసిల్దార్, టి. సత్యనారాయణ, ఎంపీడీవో, బి. మధుసూదన్ రావు, టిడిపి ప్రతినిధులు, ఊన్న రాజశ్రీ, గొద్దు చిట్టిబాబు, భైరి భాస్కరరావు, జామి వెంకటరావు, పీస కృష్ణ, కింజరాపు రామారావు, శిమ్మ చంద్రశేఖర్, బోయిన సతీష్, బెవర రాము, బతకల సంతోషి, బలగ ప్రహర్ష కుమార్, పుచ్చల కల్పన పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాల నైరలో ఘనంగా స్వచ్ఛ భారత్ దివాస్ వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : వ్యవసాయ కళాశాల నైరలో అసోసియేట్ డీన్ డాక్టర్ యం. భరత లక్ష్మి అధ్వర్యంలో 155 వ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థినీ, విద్యార్థులు జాతీయోద్యమ విజయాలను సంస్మరణ చేసుకున్నారు. గాంధీజీ ఆశయాలను, సిద్ధాంతాలను అలవర్చుకొని భావితరాలకు అందించటానికి కృషి చేయాలని అసోసియేట్ డీన్ కోరారు. జాతీయ సేవా పథకంలో భాగంగా స్వచ్ఛ భారత్ దీవాస్‌లో పాల్గొని కళాశాల పరిసరాలను పరిశుభ్రం చేసి స్వచ్ఛభారత్ దివాస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ఏ డాక్టర్ డి.చిన్నంనాయుడు, ఎన్ఎస్ఎస్‌పిఓ డాక్టర్ ఎస్. గోవిందరావు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన వారికి నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

బాపూజీ చూపిన బాట అనుసరణీయం : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన బాట అనుసరణీయమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం లోని పాత్రుని వలసలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటిష్ వారి దాస్య సంకెళ్ల నుంచి విముక్తిని చేయడానికి గాంధీజీ సత్యం, అహింస, శాంతి ఆయుధాలుగా చేసుకుని పోరాటం సాగించారన్నారు. గాంధీజీని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్య దక్షిత, పట్టు వదలని దృఢ సంకల్పం గాంధీజీ సొంతమని చెప్పారు. స్వతంత్ర ఉద్యమ సమయంలో దేశం మొత్తం పర్యటనలు చేసి భారతీయు లందరినీ ఒక్క తాటిపైకి తెచ్చి పోరాటాన్ని ఉధృతం చేశారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్త్ర బహిష్కరణ, క్విట్ ఇండియా వంటి ఉద్యమాలతో బ్రిటిష్ వారి వెన్నులో ఉనికి పుట్టించిన ధీరోదాత్తుడు గాంధీజీ అని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు నిర్మించిన బస్సు షెల్టర్ ను ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహాత్ముని ఆశయాలు ఆచరణీయం

వీసీ ప్రొఫెసర్ రజని

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మహాత్మా గాంధీ ఆశయాలు ఆచరణీయమని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం వర్సిటీలో మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు ఆచరించడమే ఘనమైన నివాళి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్, డాక్టర్ సీహెచ్. రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీకి సిక్కోలుతో ఉన్న అన బంధాన్ని వివరిస్తూ వర్సిటీ ప్రచురించిన ప్రత్యేక సమాచార బులెటిన్ను ఆవిష్కరించారు.

ట్రిపుల్ ఐటీలో : ఆర్జీయూకేటీ, శ్రీకాకుళం క్యాంపస్లో మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో ముని రామకృష్ణ, వెల్ఫేర్ గేదెల రవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.ముకుందరావు పాల్గొన్నారు.

ధర్మవరంలో : మండలం ధర్మవరంలో మేము సైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఈ సంస్థ అధ్యక్షులు టేకి ఆచారి, అరసవల్లి శశి, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

టాప్ 10 నగరాల్లో శ్రీకాకుళం ఉండాలి : కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : పారిశుద్ధ్య నిర్వహణలో శ్రీకాకుళం నగరం దేశంలోనే టాప్ టెన్ జాబితాలో చోటు సంపాదించాలని, స్వచ్ఛ శ్రీకాకుళం నిర్మాణం అందరి బాధ్యత కావాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛతా హి సేవ ముగింపు కార్యక్రమంలో భాగంగా డచ్ బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు ఆయన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి అరసవల్లి మిల్లు జంక్షన్ నుంచి 80 అడుగుల రోడ్డు మీదుగా కలెక్టరేట్ వద్ద ఉన్న డచ్ భవనం వరకు సైకిల్ ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 వరకు రెండు వారాల పాటు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని జిల్లాలో 912 పంచాయతీలలో చిత్తశుద్ధితో నిర్వహించుకోవడం అభినంద నీయమని తెలిపారు. ప్రధాని మోదీ 10 సంవత్సరంలో నుండి భారతదేశాన్ని స్వచ్ఛభారత్ తయారు చేయడం కోసం నడుం బిగించిన మహ నీయుడని కొని యాడారు. స్వచ్ఛ శ్రీకాకుళం నిర్మా ణం ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని అన్నారు. రెండు వారాల పాటు నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, పలు కంపెనీలు, డ్వాక్రా మహిళలు, కార్పొరేషన్ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది నోడల్ అధికారులు భాగస్వామ్యం కావడం గొప్ప విషయమన్నారు. రెండు వారాల పాటు పార్కులు, మైదానాలు, పాఠశాలలను శుభ్రం చేసుకోవడం జరిగిందని వివరించారు. భవిష్యత్‌లో ఇదే మాదిరిగా అందరి సహకారంతో స్వచ్ఛ శ్రీకాకుళం నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇక నుంచి ప్రతీ రెండు వారాలకోసారి నగరంలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసి పరిశుభ్రం చేసేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. పరిశుభ్రతలో శ్రీకాకుళం నగరాన్ని దేశంలో టాప్-10 నగరాల్లో ఉంచడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరం పాటుపడాలని పిలుపునిచ్చారు. డచ్ బిల్డింగ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, దీనిని ఒక ఛాలెంజ్‌గా తీసుకుంటు న్నామని తెలిపారు. ఈ భవనానికి 400 సంవత్సరాల చరిత్ర ఉందని డచ్ బిల్డింగ్‌కు జిల్లా చరిత్రకు ముడిపడి ఉందని వివరించారు. త్వరలోనే భవనం సమీపంలో ఓ పార్కును ఏర్పాటు చేసి చిన్నారులకు ఆటలు ఆడుకునేందుకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను కేంద్రమంత్రి తిలకించారు. అనంతరం సఫాయి మిత్రలకు, పలు స్వచ్ఛంద సంస్థలకు, విద్యార్థులకు సర్టిఫికేట్లు, మెమెంటోలు అందజేసి అభినం దించారు. ఇటీవల విజయవాడలో వరదల సందర్భంగా శ్రీకాకుళం నుంచి వెళ్లి అక్కడ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టిన కార్మికులకు ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 912 గ్రామ పంచాయతీలలో గత 15 రోజులలో స్వచ్ఛత కి భాగిదారీ, సంపూర్ణ స్వచ్ఛతతో సహా, స్వచ్ఛ లక్షిత్ ఏకయీ సఫాయి మిత్ర, సురక్షా శివిర్ లాంటి కార్యక్రమాలను మొత్తం 15289 నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా నగరంలోని 15 రోజుల పాటు అనేక స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించుకున్నామని తెలిపారు. అలాగే నాగావళి రివర్‌వ్యూ పార్కు అభివృద్ధికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు నిధులు కేటాయిం చేందుకు అంగీకరించారని,ఈ సందర్భంగా డచ్ భవన ఆవరణలో కేంద్ర మంత్రి మొక్కలు నాటారు. సఫాయి మిత్రలకు అవార్డులు అందజేశారు. పాఠశాల విద్యార్థులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, జిల్లా ఎస్‌పి కెవి మహేశ్వరరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ కార్పొరేషన్ కమిషనర్ ప్రసాదరావు, డీఎస్పీ సిహెచ్.వివేకానంద, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ బి సుధీర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ, వివిధ శాఖల జిల్లా అధికారులు స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు వాడటం వల్ల జరిగే పరిమాణాలపై అవగాహన

విశాలాంధ్ర - టెక్కలి : ఎరువులు వాడటం వలన జరిగే పరిమాణాలు పట్ల ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి జీ.రంగారావు అన్నారు. మండలంలో భగవానుపురం రైతు సేవ కేంద్రం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బుధవారం పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణానికి వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ సలహాలు, సూచనలను రైతులుకి తెలిపారు. అనంతరం అత్యధిక ఎరువులు వాడటం వలన జరుగు పరిమాణాలు పట్ల అవగాహన కల్పించారు. ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి విక్టర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బాలకృష్ణ, అశోక్, చిన్నబాబు, ఆదినారాయణ, గ్రామ ప్రజాప్రతినిధులు పొన్నాడ రాజారావు, మెండ దమయంతి, అప్పలస్వామి, సింహాద్రి, సారథినాయుడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అధికారులకు ఘన వీడ్కోలు

విశాలాంధ్ర - మందస : బదిలీ అయిన మందస ఎంపిడివో వాయిలపల్లి తిరుమలరావు, ఈవోఆర్‌డి అరసాడ రఘుపతిరావులకు బుధవారం ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి డొక్కరి దానయ్య అధ్యక్షత ఘనంగా వీడ్కోలు సన్మానించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపిడివో, ఈవోఆర్‌డిలను ఘనంగా సన్మానించి జ్ఞాపకలను బహుకరించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సవర చంద్రమ్మ, ఇన్‌చార్జీ ఎంపిడివో బి.రుషేశ్వరరావు, ఉపాధి ఎపివో హరిక్రిష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ జె.ఈ ప్రసన్న, పశువైద్యఅధికారులు దువ్వాడ శ్రీకాంత్, దువ్వాడ ఉమాభారతి, ఎస్.బి.ఎం ఎం.ఆర్‌సి ఎం.సి.హెచ్.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - కవిటి : రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు బుధవారం రాజపురం గ్రామంలో ఉద్యానవన శాఖ ద్వారా ఆర్ అండ్ ఆర్ పథకం ద్వారా ఉద్యానవన రైతులకు కొబ్బరి మొక్కలు ఎమ్మెల్యే అశోక్ చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ వరుస తుఫాన్లతో ఉద్దాన ప్రాంతం అల్లకల్లోలంగా మారిందని ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న ఉద్దాన ప్రాంత కొబ్బరి రైతులను ఆదుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందని అన్నారు. కొబ్బరి రైతులు మోములో చిరునవ్వు చూడాలన్నదే నా ఉద్దేశం అని ఆయన అన్నారు అందుకోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలిపారు.

ఆర్ అండ్ ఆర్ పథకం ద్వారా కొబ్బరి రైతులకు కొబ్బరి మొక్కలను పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఉద్దాన ప్రాంతం లో కోకోనట్ పార్క్ నా చిరకాల స్వప్నమని కోకోనట్ పార్కు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని త్వరలో ఉద్దాన ప్రాంతం లో కోకోనట్ పార్క్ స్థాపించడమే నా లక్ష్యమని ఆయన అన్నారు.

పాతపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీరుతాం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర - జలుమూరు : శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి తీరుతామని శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కేంద్ర విమానాయా శాఖ మంత్రి కింజరా రామ్మోహన్ నాయుడు అన్నారు. బుధవారం మండల కేంద్రం పాతపట్నంలో ప్రధానమంత్రి జన్మన్ వసతి గృహానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ నాలుగు హాస్టల్ భవనాలు మంజూరు అయితే అందులో పాత పాటలు నియోజకవర్గం నికి మంజూరు చేశామని 230 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో ఇక్కడ దీని నిర్మాణం జరుగుతుందని ఆయన అన్నారు కేంద్ర రాష్ట్ర మంత్రులు వాదాల్లో పాతపట్నంలో అడుగు పెట్టిన బాబాయి అబ్బాయిలకు ప్రజలు అభిమానులు గజమాలవేసి నీరాజనం పట్టారు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడి నియోజకవర్గం కావడం అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీల ప్రకారం పాతపట్నం నియోజకవర్గంలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని అలాగే పాతపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బంధ పడకల ఆసుపత్రిగా పెంచుతామని తెలిపారు గతంలో మంజూరు చేసిన మూడు ఎత్తిపోత పథకాలను మరమ్మత్తులు చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ముందుకు సాగుతుందని అన్నారు ఉమ్మడి కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తుందని ఆయన అన్నారు స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వీరితోపాటు జిల్లా కలెక్టర్ సుప్రీం దినకల్ పుండ్కర పలువురు అధికారులు టిడిపి నేతలు అభిమానులు వందలాది ప్రజలు పాల్గొన్నారు.

మహాత్ముని శాంతి మార్గం అనుసరణీయం : ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్ముడు ఆచరించిన శాంతి మార్గం ప్రస్తుతం అందరికీ అనుసరణీయమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవ రణలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమా లవేసి నివాళులర్పించారు. అనంతరం చిక్కుల సేవా సమితి నిర్వహించిన కా ర్యక్రమంలో పెద్ద చెరువు గట్టుపై మొక్క లు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ స్వాతంత్ర్య సాధనకు శాంతి సత్యం అహింస లను ఆయుధాలుగా చేసుకుని మహనీయుడయ్యాడని తెలిపారు. హె చ్చరించిన పాట చెట్లు నాటడం వాటిని సంరక్షించటం ఆరోగ్యవంతమైన వాతా వరణాన్ని నెలకొల్పడం వంటి అంశాలు ప్రతి ఒక్కరూ అనుసరించా లన్నదే గాంధీ ఆశయమన్నారు. ఆయన ఆసియాసాధ నకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నా రు. అలాగే పట్టణంలోని కాలవలను పరి శీలించారు. స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు నిర్వహించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కమిష నర్ పూజారి బాలాజీ ప్రసాద్ తెలుగు దేశం వివిధశ్రేణుల నాయకులు కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గాంధీజీ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకోవాలి : పలువురి వక్తలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : స్వాతంత్ర్య సముపార్జనకు కృషి చేసి, గ్రామస్వరాజ స్థాపనకు నాంది పలికిన పూజ్య బాపూజీ గాంధీజీ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని, ఆయన అశయాలను సఫలీకృతం చేయాలని రాష్ట్ర క్యాబినెట్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం గాంధీ 156వ జయంతి సందర్భంగా, నిమ్మాడలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రాహానికి మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, మిఠాయిలు, పండ్లు పంపిణీచేశారు. స్థానిక జూనియర్ కోర్టులో మండల న్యాయసేవాసంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్. ప్రసన్నలత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాంధీ మార్గంలోనే నడవాలని అలా నడిచిన నాడే మన పేరు చిరస్థాయిలో నిలిచిపోతుందని విద్యార్థులకు వివరించి, కోర్టు అవరణలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందిలో కలిసి పారిశు ధ్యపనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట : పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం జాతిపిత, మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు, రమణ సాహూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీజీ విగ్రహానికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి లో సుమారు 50 మంది రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆర్.సి, ఊన్న రంగనాథ్, కోశాధికారి, బుజ్జి, ప్రతినిధులు, ఊన్న వెంకటేశ్వరరావు, జి.కృష్ణ, ఎస్. సాయి శ్రీనివాస్ శర్మ, ఫకీర్ రాజు, బోయిన బాలకృష్ణ, అడ్వకేట్, జి. సత్యనారాయణ, నాగరాజు, బాల గంగాధర్, శిల్లా రవికుమార్, తూముల శ్రీనివాస రావు, మెండ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం : గాంధీ జయంతిని పురస్కరించుకుని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్ క్యాంపు కార్యాలయంలో మహాలక్ష్మి యూత్ క్లబ్, ఎన్ఈఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ చైర్మన్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అధ్వర్యం లో బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి 612 యూనిట్లు రక్తం సేకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా ఎస్పీ మహేశ్వరరెడ్డి, జిల్లా వైద్య శాఖ అధికారి బొడ్డేపల్లి మీనాక్షి, జే సి ఖాన్ రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్మోహన్ రావు పాల్గొని ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రక్త నిల్వలు సరిపడే అంత లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, ప్రతి పంచాయతీ లో యువతి యువకులు రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కొరారు. కోట్లు ఖర్చు చేసినా కృత్రిమంగా తయారు చేయలేని రక్తాన్ని దాతలు మాత్రమే ఇవ్వగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వివేకానందా, నాలుగు ముడలాలు కు చెందిన నాయకులు, ముప్పిడి సురేష్, బెందు మల్లేశ్వరరావు, రవి, జగన్నాథం నాయుడు, భానోజీ నాయుడు, ప్రభాకర్, అననదరావు, అశోక్, శ్రీను, యువతి, యువకులు, మీడియా సభ్యులు బలివాడ శ్రీను, శ్రీకాంత్, కోటి, వెంకట్రావు, స్వచ్ఛంద గా వచ్చి రక్తదానంలో పాల్గొన్నారు.

టెక్కలి : మాత్మ గాంధీ వాదంతో శాంతిని ఆలమర్చుకొని ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని నియోజకవర్గ ఇన్చార్జ్ కణితి కిరణ్ కుమార్ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతమైన మాట్లాడుతూ గాంధీ ఆశయాలను, ఆలోచనలు, వారు చేసిన త్యాగాలు గురించి వివరించారు. ఆయన బాటలో నడిస్తే ఏ ఒక్కరి దగ్గర తలవంచాల్సిన అవసరం ఉండదని కొనియాడారు. వారితోపాటు జనసైనికులు తదితరులు ఉన్నారు.

శాఖా గ్రంథాలయంలో..

స్థానిక శాఖ గ్రంథాలయంలో మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలిత గ్రంథాలయ అధికారి బి.రూపవతి చేతుల మీదగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ యొక్క జీవిత చరిత్రను పాఠకులకు వివరించారు.

టెక్కలి : ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతిపిత మహాత్మా గాంధీ, దేశ మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు మహాత్మా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మహాత్ముల త్యాగాలను స్మరించురు. విద్యార్థులు గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి ల సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హే సేవ అనే కార్యక్రమం ద్వారా ఐతమ్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ అనేక సేవా కార్యక్రమాల చేపట్టిందన్నారు. ప్రధానంగా ప్లాస్టిక్ రహిత సమాజం ప్రజల్లో చైతన్యపరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఎస్వి మూర్తిప్రసాద్, చీఫ్ వార్డెన్ డాక్టర్ ఎం జయమన్మధరావు, హెచ్ఓడి డాక్టర్ ఎంవి రమణయ్య, ఫ్యాకల్టీ సూర్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకిపల్లిలో...

మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకిపల్లి ప్రధానోపాధ్యాయురాలు ఎం అనురాధ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ కి పూలమాలలు వేసి, దీపారాధనతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు చల్ల భారతి, వ్యాయామ ఉపాధ్యాయులు బాదాన నారాయణరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పలాస : కాశీబుగ్గ విగ్రహం వద్ద వైసీపీ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉంగ సాయిక్రిష్ణ, పైల చిట్టి, బి.క్రిష్ణారావు, గుజ్జు జోగారావు, బెల్లాల శ్రీను, దువ్వాడ కవికుమార్‌లు పాల్గొన్నారు. కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద కూటమి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో పీరుకట్ల విఠలరావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, బి.నాగరాజు, టంకాల రవిశంకర్‌గుప్తా, జోగ మల్లీ, కొరికాన శంకర్, కొర్రాయి బాలక్రిష్ణ, తమ్మినాన మాధవరావు, కూన క్రిష్ణారావులు పాల్గొన్నారు. పలాస డిగ్రీ కళాశాలలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మీ పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

కాశీబుగ్గ : పలాస జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ అధికారులు టి.వాసుదేవరావు, టి.పాపారావు, కొండల మధుబాబులు పాల్గొన్నారు. పలాస మథర్‌థెరిస్సా స్కూల్ పాఠశాలలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్రహ్మణతర్లా ఉన్నత పాఠశాలలో గాంధీ విగ్రహానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.రమణ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో వద్ది యాధగిరి, సింహాచలం, రత్నాకర్, క్రిష్ణారావు, వెంకటరావు, రఘుపాత్రుని బాల, జోగారావు, ఆర్.సుధాకర్‌లు పాల్గొన్నారు. బ్రాహ్మణతర్లా, గరుదఖండి గ్రామాల్లో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు.

వజ్రపుకొత్తూరు : మహత్మగాంధీ జయంతి వేడుకులు ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఎంపిడివో ఈశ్వరమ్మ, ఎపివో కేశవరావులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మందస: మండలంలో కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జలుమూరు : ప్రముఖ పుణ్యక్షేత్రం జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో అక్టోబర్ 2 గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు తమన్న గారి సతీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు మహాత్మా గాంధీ చిత్రపటానికి స్థానిక ఎంపీడీవో కే అప్పలనాయుడు తెర బలరా స్థానికులు పూలమానులు వేసి నివాళులర్పించారు గాంధీ సాధన లక్ష్యాలు వివరించారు గ్రామంలో స్వచ్ఛ సేవ కార్యక్రమం నిర్వహించారు గ్రామ ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు ప్రజల్లో స్వచ్ఛ సేవా హెత్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి పి ఉమామహేశ్వరరావు ఎంపీటీసీ కే ప్రసాదరావు స్థానికులు తర్ర బలరాం దేవా సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

సోంపేట : సోంపేట పట్టణంతో పాటు మండలంలో అనేక చోట్ల గాంధీ జయంతి సందర్భంగా బుధవారం జాతిపితకు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఘనంగా నివాళులు అర్పించారు. సోంపేట పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటీసీ తడక యశోద, ఎంపీడీఓ బి.వెంకటరమణ, ఉపసర్పంచ్ ఎం.వెంకటరమణ తదితరులు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

మాకన్నపురంలో : మాకన్నపురం గ్రామంలో సర్పంచ్ మద్దిల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్లాప్‌మిత్రలకు సేఫ్టీకిట్లు సర్పంచ్ అందజేశారు. పంచాయతీ కార్యదర్శి మధు, ఫీల్డ్ అసిస్టెంట్ త్రినాధ్, ఈఓ లోకనాథం, మద్దిల చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో : సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ ఎ.మోహనరావు, ఎజిఎంసి రజనీకుమారి, ఎన్ఎస్ఎస్ పీఓలు రామినాయుడు, ప్రసాద్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

కొత్తూరు : అమరులైన మహాత్మా గాంధీ ,శాంతి దూత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ లు మహనీయులు శాంతికాముకులు వారి జయంతులు ఒకే రోజుఅని పదవీ విరమణ ఉద్యోగుల సంఘం నాయకులు వై.దాస్ నాయుడు అన్నారు మహ నీయుల జయంతి సందర్భంగా స్థానిక. ప్రభుత్వ.సామాజిక. ఆసుపత్రిలో రోగులకు పల్లు, రొట్టెలను పంపిణీ చేశారు అంతక ముందు మహా నియులు చిత్ర పటాలు కు పూమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పలువురు. పదనీ విరమణ ఉద్యుగులున్నారు

కవిటి : మండలంలోని కవిటి,పి వై జి పుట్టుగ,బెజ్జి పుట్టుగ,బొరివంక, తదితర గ్రామాల్లో గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిటి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ నర్తు రామారావు,ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ చేతుల మీదుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి సూర్యనారాయణరెడ్డి, ఈవోపీఆర్డి శివాజీ పాణిగ్రహి,వైస్ ఎంపీపీ కర్రీ గోపయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, సర్పంచ్లు పూడి లక్ష్మణరావు,ఎస్పీ నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు. బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పాఠశాల హెడ్మాస్టర్ సనపల రామకృష్ణ, ఎస్ఎంసి చైర్మన్ బల్లెడ సౌమ్య శ్రీవతి, చేతుల మీదుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. కవిటి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు అధ్యక్షతన జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బి రమేష్,ఈవో వీరభద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు. బెజ్జి పుట్టుగ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి మాజీ జడ్పిటిసి సభ్యుడు వీ కృష్ణారావు,సోంపేట మండలం వ్యవసాయ అధికారి బోర్ర నరసింహమూర్తి,గ్రామస్తులు చేతుల మీదుగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు అధ్యాపక సిబ్బంది తో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. అంతకు ముందు విద్యార్థులు స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. జె. పాపారావు, జి. విష్ణు మూర్తి, పి. హరి, కె. ఉగాది నాయుడు, బి. శ్రీను బాబు,డి.అనసూయ, కె. కరుణశ్రీ, డి. రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు. కవిటి ఎస్ వి జె విద్యాసంస్థలు ఆవరణం లో డిగ్రీ కాలేజీ యూనిట్ 1,2 జూనియర్ కాలేజీ యూనిట్ విద్యార్థులు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్స్ భాస్కర్ రావు,పీ సత్యం ,ఎన్ ఎస్ ఎస్ , పీ ఓ లు.మహేష్ పాల్గొన్నారు.

శ్రీకాకుళం : జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో గాంధీ జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ బి సుధాకర్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ గాంధీ దేశ స్వాతంత్రం కోసం అహింస పద్ధతుల్లో చేసిన పోరాటం యావత్ ప్రపంచానికే మార్గదర్శకమన్నారు. నేటి సమాజం గాంధీ చూపించిన మార్గంలో నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎం స్వరూప రాణి, సూపరింటెంట్లు ఎల్ నాగేశ్వరరావు, బుచ్చిరాజు, శ్రీనివాస్, పాణిగ్రహి, శ్రావణ్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నందిగాం : జాతిపిత మహాత్మా గాంధీ తివంగత ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పెద్ద తామరపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు పాఠశాల ఆవరణంలో ఉన్న మహాత్ముని విగ్రహానికి శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాలక శంకర్రావు విద్యార్థులు పాల్గొన్నారు చిన్నారులు వేసిన గాంధీ శాస్త్రి వేసాధారణ పలువురు నాకట్టుకున్నాయి.

పొందూరు : గాంధీ జయంతి సందర్భంగా తాడివలస గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించిన గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి తమ్మినైన మణెమ్మ, కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అహింసనే ఆయుధంగా మలుచుకుని ఏదైనా సాధించవచ్చు అని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని క్రూలద్రోలి...భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన మహనీయుడు గాంధీ. తెల్లదొరలను తరిమికొట్టేందుకు అప్పట్లో ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు పోరాదారు. తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారు. అయితే, మహాత్మ గాంధీ అహింసమార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్ల నుంచి దేశానికి విముక్తి కల్పించారు. ఆత్మాభిమానం, గౌరవాల్ని వేరెవరో పరిరక్షించరని, మనకు మనమే వాటిని కాపాడుకోవాలంటూ పిలుపునిచ్చి ఎందరికో తన ఉద్యమస్ఫూర్తిని నింపిన మహనీయుల గాంధీ గారిని కొనియాడారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి బి. శ్రీనివాసరావు, గ్రామ సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది, సర్పంచ్ ప్రతినిధి టి.వి.జగన్నాధరావు లు పాల్గున్నారు.

పొందూరు : మండలంలో జాతిపిత మహా త్మాంధీ జయంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు.. భారతదేశానికి స్వాతంత్ర్య సముపార్జనలో గాంధీ పాత్రను కొనియా దారు. ముఖ్యంగా మండలంలో ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో జయంతి వేడుకలు నిర్వ హించారు. ఏఎఫ్ కే కే సంఘం వద్ద సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కామేశ్వరప్రసాద్, డి. మొ కటరమణలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. పొందూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో గాంధీ విగ్రహం ఉన్నా గాంధీ జయంతిని విస్మరించడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గాంధీ విగ్రహాన్ని పాఠశాలలో ఏర్పాటుచేసిన బలివాడ కిషోర్ కుటుంబసభ్యులు జయంతి వేడుకలు నిర్వహించేందుకు పాఠశాలకు వెళ్ళినా హెచ్ఎంగాని, ఉపాధ్యాయులుగాని లేకపోవడంతో వెనుదిరిగారు.

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జాతిపిత మహాత్మా గాంధీ చూపిన బాట మనందరికీ ఆదర్శనియము, స్ఫూర్తిదాయకుమని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సత్యం, అహింస సిద్ధాంతాలను ఆయుధాలుగా స్వాతంత్ర ఉద్యమంలో శాంతియుత సమాజం స్థాపనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు మహాత్మా గాంధీజీ అని అన్నారు. ఈ గాంధీజీ జయంతి వేడుకల్లో శ్రీకాకుళం పట్టణ డిఎస్పి సిహెచ్ వివేకానంద, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు డిఎస్పీ శేషాద్రి నాయుడు, సిఐ ఈమైనల్ రాజు,ఆర్ఐ నర్సింగ రావు, ఎస్సైలు ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : భారతదేశ స్వతంత్ర సంగ్రామ చరిత్రలో మహాత్మా గాంధీ పోషించిన పాత్ర చిరస్మ రణీయంగా నిలిచిందని మాజీ స్పీకర్ మరియు వైసీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ పరిశీలకులు తమ్మినేని సీతారాం అన్నారు. నాటి స్వతంత్ర సమరయోధు ల్లో మహాత్మా గాంధీ చరితార్థుడని కొనియాడారు. బుధవారం ఆమదాలవలస లో మున్సిపాలిటీ పరిధిలోని వన్ వే జంక్షన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి మార్గంలో పయని స్తూ ప్రజలను చైతన్యవంతులు చేస్తూ స్వతంత్ర సాధన కోసం మహాత్ముడు వేసి న అడుగులు చరిత్రలో ప్రత్యేక పేజీలుగా నిలిచాయన్నారు. స్వతంత్ర పోరాటంలో గాంధీ పాత్రను, అతను పోషించిన క్రియా శీలక నిర్మాణాన్ని చరిత్రకారులు గాంధీ యుగంగా అభివర్ణించారన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జి చింతాడ రవి కుమార్ సీనియర్ నాయకులు కోట గోవిందరావు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్ బొడ్డేపల్లి అజంత కుమారి వైస్ ఫ్లోర్ లీడర్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు సంపతరావు రామారావు పొన్నాడ చిన్నారావు మామి డి రమేష్ సాధు కామేశ్వరరావు సిల్లామ ల్లి కుసుమంచి శ్యాం ప్రసాద్ ముత్తా విజయ్ అత్తలూరి రవికాంత్ తదితర వైఎస్ ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్ : సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పయనించి పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని అందించే మహనీయుడు మహాత్మా గాంధీజీ అని పలువురు కమిటీ సభ్యులు కొనియాడారు. బుధవారం గాంధీజీ జయంతి సందర్భంగా నగరంలో గల తెలుగు బాప్టిస్ట్ ఆలయం రెండవ ఆరాధన సొసైటీ సభ్యులు నగరంలో ఉన్న శాంతి అనురాగ్ నిలయం, బెహరా మనోవికాస కేంద్రం తోపాటు మథర్‌థెరీసా హోం, రిమ్స్ ఆసుపత్రి అన్ని వార్డులో రోగులకు పలు రకాల పండ్లు, రొట్టెలు, పంచిపెట్టారు. ప్రతీ ఒక్కరూ సన్మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి సొసైటీ ప్రెసిడెంట్ ఆనంద రత్నకుమార్, సెక్రటరీ ఎంఎస్సీ శేఖర్, రిటైర్డ్ తహశీల్దార్ నరసయ్య, అర్చిట్ట్ ప్రసాద్, డీబీడీబీ కుమార్, గిరిరాజ్‌కుమార్, సంఘ సభ్యులు, విశ్వాసులు తదితరులు ఉన్నారు.